ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 18-10.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈనాడు ప్రపంచం మొత్తం భారత్ ను నమ్మకమైన, బాధ్యతాయుతమైన, దృఢమైన భాగస్వామిగా చూస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. పర్యాటక, ఆతిథ్య రంగాలను బలోపేతం చేయడం , అంతర్జాతీయ సహకారాన్ని పెంచడం, ఉపాధిని సృష్టించడంపై పర్యాటక శాఖ దృష్టి సారించిందని ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ అన్నారు.

3. ఈరోజు లక్నోలో బ్రహ్మోస్ క్షిపణుల మొదటి బ్యాచ్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జెండా ఊపి ప్రారంభించనున్నారు.

4. డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ సెమీ-ఫైనల్‌కు , భారత పురుషుల డబుల్స్ జంట సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి చేరుకున్నారు.

**PM-SUMMIT**

ఈనాడు ప్రపంచం మొత్తం భారత్ ను నమ్మకమైన, బాధ్యతాయుతమైన, దృఢమైన భాగస్వామిగా చూస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. నిన్న సాయంత్రం కొత్త ఢిల్లీలో ఒక ప్రైవేట్ మీడియా హౌస్ నిర్వహించిన ప్రపంచ సదస్సులో ఆయన మాట్లాడుతూ... ఎలక్ట్రానిక్స్ నుండి ఫార్మాస్యూటికల్స్ వరకు , ఆటోమొబైల్స్ నుండి మొబైల్ తయారీ వరకు , మన దేశంలోకి పెట్టుబడులు వెల్లువలా ప్రవహిస్తున్నాయ ని అన్నారు . ఈ పెట్టుబడులు ప్రపంచ సరఫరా గొలుసు నాడీ కేంద్రంగా మన దేశం మారడానికి సహాయపడుతున్నాయని

చెప్పారు. యూరోపియన్ దేశాలు మన దేశంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాయని, దీని ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన జరుగుతుందని నరేంద్రమోదీ అన్నారు.

**Byte ప్రధానమంత్రి మోదీ**

ఇటీవలి అతిపెద్ద వ్యాపార ప్రతినిధి బృందంతో వచ్చిన బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ పర్యటనను ప్రస్తావిస్తూ, మన దేశంలో లభించే అకాశాలకు ఈ పర్యటన ఒక ఉదాహరణ అని అన్నారు. G-7 దేశాలతో భారత్ వాణిజ్యం 60 శాతానికి పైగా పెరిగిందని నరేంద్రమోదీ తెలిపారు. మన దేశం ఈనాడు చిప్స్ నుండి షిప్‌ల వరకు తయారుచేస్తూ స్వావలంబన సాధించిందని, మన దేశ విశ్వాసం అన్ని రంగాలలో స్పష్టంగా ఉందని ఆయన అన్నారు. ఉగ్రవాద దాడుల తర్వాత మన దేశం ఇకపై మౌనంగా ఉండదని , బదులుగా, సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడులు , సిందూర్ వంటి సైనిక చర్యల ద్వారా స్పందిస్తుందని నరేంద్రమోదీ అన్నారు.

**(S/B PM MODI)**

**NSD**

## VP- SHEKHAWAT MEET

కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేఖావత్ నిన్న న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో ఉ ప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌ను క లుసుకున్నారు. పర్యాటక , సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పనితీరు , కీలక కార్యక్రమాలు , భవిష్యత్తు ప్రణాళికల గురించి తనకు వివరించినట్లు ఉప రాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు. పర్యాటక, ఆతిథ్య రంగాలను బలోపేతం చేయడం , అంతర్జాతీయ సహకారాన్ని పెంచడం , ఉపాధిని సృష్టించడం, మన దేశ గొప్ప సాంస్కృతిక , సహజ వారసత్వాన్ని ప్రోత్సహించడంపై మంత్రిత్వ శాఖ దృష్టి సారించిందని రాధాకృష్ణన్ అన్నారు. మంత్రిత్వ శాఖల ప్రయత్నాలను ఉప రాష్ట్రపతి ప్రశంసించారు.

**NSD**

## RAJNATH BRAHMOS-UP

ఉత్తరప్రదేశ్ లో ఈరోజు లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌లో తయారు చే సిన బ్రహ్మోస్ క్షిపణుల మొదటి బ్యాచ్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ , ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

జెండా ఊపి ప్రారంభించనున్నారు. క్షిపణి వ్యవస్థ తయారీ నుండి తుది పరీక్ష వరకు మొత్తం ప్రక్రియను స్వదేశీంగా నిర్వహిస్తున్న మొదటి యూనిట్ లక్నో బ్రహ్మోస్ యూనిట్. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి, ముఖ్యమంత్రి బూస్టర్ భవనాన్ని ప్రారంభిస్తారు . బూస్టర్ డాకింగ్ ప్రక్రియ మొదలైన ప్రదర్శనలను చూస్తారు.

**NSD**

**SHIVRAJ-MEETING**

పప్పు ధాన్యాల రంగంలో స్వావలంబన మిషన్ పై, ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమాలపై కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 11 మంత్రిత్వ శాఖల మంత్రులతో వ్యవసాయ శాఖ మంత్రి సమావేశం నిర్వహించి, ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనను రానున్న రోజుల్లో వేగవంతంగా అమలు చేసే విషయంపై చర్చించారు.

**NSD**

## BIHAR NOMINATIONS

బీహార్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ నామినేషన్ల ప్రక్రియ నిన్నటితో ముగిసింది. ఈ దశలో, 18 జిల్లాల్లోని 121 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 6న పోలింగ్ జరుగుతుంది. నామినేషన్ పత్రాల పరిశీలన ఈరోజు జరుగుతుంది . అభ్యర్థులు అక్టోబర్ 20 వరకు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. మొదటి దశ నామినేషన్ల చివరి రోజున , నితీష్ కుమార్ ప్రభుత్వంలోని నలుగురు మంత్రుల తో సహా అనేక మంది ప్రముఖ అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని మా ప్రతినిధి తెలియజేశారు.

**NSD**

## WORLD MENOPAUSE DAY

నేడు ప్రపంచ మోనోపాజ్ దినం సందర్భంగా , మహిళలు ఆయుర్వేద సమగ్ర పద్ధతులు , సమతుల్య ఆహారం , మూలికా మద్దతు , యోగా, బుద్ధిపూర్వక జీవనాన్ని స్వీకరించాలని ఆయుష్ మంత్రిత్వ శాఖ కోరింది. సున్నితమైన రుతువిరతి పరివర్తన , మెరుగైన జీవన

నాణ్యత, ఆరోగ్యకరమైన వృద్ధాప్యా నికి దోహదపడుతుందని పేర్కొంది. కేంద్ర ఆయుర్వేద శాస్త్రాల పరిశోధన మండలి ద్వారా మంత్రిత్వ శాఖ , రుతువిరతి సమయంలో, ఆ తరువాత శారీరక, భావోద్వేగ, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి ఆయుర్వేదం సమగ్ర పరిష్కారాలను చూపుతుందని పేర్కొంది. ఈ సందర్భంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేష్ కోటేచా మాట్లాడుతూ... పరిశోధనపై దృష్టి పెట్టి, క్లినికల్ ధ్రువీకరణ , ప్రజారోగ్య ఏకీకరణ ద్వారా, రుతువిరతి వెల్నెస్ ఆయుర్వేద చర్యలను ప్రపంచవ్యాప్తంగా మరింత అందుబాటులోకి, తీసుకురానున్నట్లు చెప్పారు.

**NSD**

## PAK- SOLDIERS KILLED

ఈరోజు ఆఫ్ఘన్ సరిహద్దు సమీపంలో ఉత్తర వజీరిస్తాన్‌లోని పాకిస్తాన్ సైనిక శిబిరంపై ఉగ్రవాదులు జరిపిన ఆత్మాహుతి దాడిలో ఏడుగురు పాకిస్తాన్ సైనికులు మరణించార ని, 13 మంది గాయపడ్డారని పాకిస్తాన్ భద్రతా అధికారులు తెలిపారు. ఒక ఉగ్రవాది పేలుడు పదార్థాలు నిండిన వాహనాన్ని సైనిక శిబిరం సరిహద్దు గోడ కు ఢీకొట్టడంతో ఈ పేలుడు సంభవించింది. మరో ఇద్దరు ఉగ్రవాదులు శిబిరంలో కి చొరబడే ప్రయత్నం చేయగా కాల్చి చంపినట్లు పాకిస్తాన్ సైన్యం తెలిపింది.

**NSD**

## BSNL-DIWALI OFFER

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ BSNL దేశ వ్యాప్తంగా కొత్త కస్టమర్ల కోసం దీపావళి పండుగ ఆఫర్‌గా 1 రూపాయి దీపావళి 4G ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈనెల 15 నుండి వచ్చే నెల 15 వరకు వర్తించే ఈ ప్లాన్ , అపరిమిత కాల్స్, రోజుకు 2 GB డేటా , రోజుకు 100 SMSలతో సహా 30 రోజుల ఉచిత మొబైల్ సేవలను అందిస్తుంది. ఈ పండుగ ప్లాన్‌ను ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ ఎ. రాబర్ట్ జె. రవి ప్రకటిస్తూ ... 1 రూపాయికి దీపావళి బొనాంజా ప్లాన్ ద్వారా దేశ ప్రజలు మన అత్యాధునిక , మేక్-ఇన్-ఇండియా 4G నెట్‌వర్క్ ను ఉపయోగించుకోవడానికి వీలు కలుగుతుందని అన్నారు.

NSD

**MEHUL CHOKSI EXRADITION**

పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని మన దేశానికి అప్పగించడానికి బెల్జియం కోర్టు ఆమోదం తెలిపింది. 13 వేల కోట్ల రూపాయల మేరకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ( PNB) ను మోసం చేసిన కేసులో మెహుల్ చోక్సీని మన దేశంలో వెతుకుతోంది. భారత్ అభ్యర్థన మేరకు బెల్జియం పోలీసులు చోక్సీని అరెస్టు చేయడం చెల్లుబాటు అవుతుందని ఆంట్వెర్ప్ లోని కోర్టు నిన్న తీర్పు ఇచ్చింది. కేంద్ర నేర పరిశోధన బ్యూరో CBI అధికారిక అప్పగింత అభ్యర్థన మేరకు ఆంట్వెర్ప్ పోలీసులు ఏప్రిల్ 11న మెహుల్ చోక్సీని అరెస్టు చేశారు. అప్పటి నుండి అతను కస్టడీలోనే ఉన్నాడు , చోక్సీ పారిపోయే అవకాశం ఉండడంతో అనేక బెయిల్ పిటిషన్లను తిరస్కరించారు.

NSD

**BADMINTON**

డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ సెమీ-ఫైనల్‌కు , భారత పురుషుల డబుల్స్ జంట సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి , చిరాగ్ శెట్టి చేరుకున్నారు. నిన్న రాత్రి జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో అన్‌సీడెడ్ ఇండోనేషియా ద్వయం ముహమ్మద్ రియాన్ అర్డియాంటో , రహమత్ హిదాయత్‌లను 21-15, 18-21, 21-16 తేడాతో ఓడించారు. ఈ జంట ఈరోజు సెమీ ఫైనల్‌లో జపాన్‌కు చెందిన టకురో హోకి , యుగో కోబయాషితో తలపడ తారు. అయితే, పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో లక్ష్య సేన్ 9-21, 14-21 తేడాతో ఏడో సీడ్ ఫ్రెంచ్ ఆటగాడు అలెక్స్ లానియర్ చేతిలో ఓడిపోయి టోర్నమెంట్ నుంచి నిష్క్రమించారు.

NSD

**SWATI MP-I 18.10.25**

**PM-SUMMIT**

Prime Minister Narendra Modi has said, the entire world today sees India as a reliable, responsible and resilient partner. Speaking at the World Summit organised by a private media house in New Delhi last evening, Mr Modi said, from electronics to pharmaceuticals, and from automobiles to mobile manufacturing, a wave of investment is flowing into India. He

emphasized that these investments are helping India become a nerve centre of the global supply chain. He asserted that India's growth today is shaping global opportunities. He cited the recent EFTA Trade Agreement as an example, under which European nations have committed investments worth 100 billion dollars in India. He said, this will lead to large-scale job creation.

**S/B PM MODI**

Referring to the recent visit of UK Prime Minister Keir Starmer, who arrived with the largest-ever business delegation, Prime Minister Modi remarked that this reflects the scale of opportunities the world sees in India. He highlighted that India's trade with G-7 countries has increased by over sixty percent.

Mr Modi stated that India today is in no mood to stop and will neither pause nor slow down, adding that 140 crore Indians will move forward together with full momentum. The Prime Minister pointed out that in a world facing diverse roadblocks and speed breakers, the discourse around an "Unstoppable India" is both natural and timely. The Prime Minister asserted that over the past eleven years, India has shattered every doubt and overcome every challenge. He highlighted that India has transitioned from being part of the "Fragile Five" to becoming one of the top five global economies. He said, inflation is now below two percent, while the growth rate exceeds seven percent. He asserted that from chips to ships, the confidence of a self-reliant India is evident across all sectors. He emphasized that India no longer remains silent after terrorist attacks, instead, it responds decisively through surgical strikes, air strikes, and operations like Sindoor.

**(S/B PM MODI)**

Prime Minister Modi said, edge of the unknown may represent uncertainty for the world, but for India, it is a gateway to opportunity. He emphasized that whether in technology, vaccine development during the pandemic, skilled manpower, fintech, or the green energy sector, India has converted every risk into reform, every reform into resilience, and every resilience into revolution. He highlighted that over the past eleven years, his government has focused on democratizing both policy and process, an important factor behind the rise of an unstoppable India. The Prime Minister said, in 2014, more than half of India's population did not have a bank account. He said, today, every village in India has at least one banking touch point, noting over 50 crore Jan Dhan accounts opened in

past decade.

Prime Minister Modi the substantial strides the country has made in tackling Maoist terrorism. He said, Maoist terrorism is a great injustice and a grave sin against the nation's youth. He said, since 2014, his government has worked with full sensitivity to reintegrate misguided youth into the mainstream. Mr Modi assured the people of India that the day is not far when India will be completely free from Naxalism and Maoist violence, adding that it's a guarantee of their government. He said, while 11 years ago, over 125 districts were affected by Maoist violence, today that number has reduced to just 11 districts. Of these, only three remain highly Naxal-affected. He stated that over the past decade, thousands of Naxalites have surrendered, abandoning the path of violence, including 303 in the last 75 hours alone, many of them carrying large bounties. The Prime Minister affirmed that these individuals are now returning to the mainstream of development and openly acknowledging that they were on the wrong path. He said, this Diwali, regions freed from Maoist terrorism will celebrate with renewed joy, lighting lamps of happiness.

**(S/B PM MODI)**

**<><><>PIB/CB/SUPARNA/0515 HRS**

**PARAS EP-I 17.10.2025**

**VP- SHEKHAWAT MEET**

Culture and Tourism Minister Gajendra Singh Shekhawat called on the Vice-President C P Radhakrishnan today at Parliament House in New Delhi. In a social media post, the Vice-President informed that he was briefed on the functioning, key initiatives, and future plans of the Ministry of Tourism and Culture. Mr Radhakrishnan further said that the discussion focused on strengthening the tourism and hospitality sectors, enhancing international cooperation, generating employment, and promoting India’s rich cultural and natural heritage. The Vice-President also appreciated the Ministries’ efforts and suggested greater focus on destination-specific tourism, as well as medical and spiritual tourism. During this meeting, Ministers of State Rao Inderjit Singh and Suresh Gopi were also present.

**<><>ISHANI/SAMARTH/2039 HRS**

**SWATI :: SUSHMAA MP-I 18.10.25**

**RAJNATH BRAHMOS-UP**

Defence Minister Rajnath Singh and Chief Minister Yogi Adityanath will flag off the first batch of BrahMos missiles manufactured at the BrahMos Aerospace unit in Lucknow today. The Lucknow BrahMos unit is the first facility in the Uttar Pradesh Defence Corridor where the entire process—from missile system manufacturing to final testing—is carried out indigenously. During the ceremony, the Defence Minister and the Chief Minister will inaugurate the Booster Building and witness a demonstration of the booster docking process. Presentations are also scheduled on the airframe and avionics systems, Pre-Dispatch Inspection (PDI) in the Warhead Building, and the BrahMos simulator.

**<><><>SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/0605 HRS**

**BS DP-I 17.10.2025**

**SHIVRAJ-MEETING**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan today held a high-level meeting on Self-Reliance in Pulses Mission and the Pradhan Mantri Dhan-Dhaanya Krishi Yojana. During the meeting, the Minister asked for the time-bound implementation of this scheme. Mr. Chouhan will held a meeting with ministers from 11 ministries to ensure the expeditious execution of the Pradhan Mantri Dhan-Dhaanya Krishi Yojana in the coming days. The Minister said that the timely execution of both initiatives at the ground level would benefit farmers directly.

<><><>**PRIYA/1402HRS**

**SWATI MP-I 18.10.2025**

**BSNL-DIWALI OFFER**

Bharat Sanchar Nigam Limited (BSNL) has introduced a 1 rupee Diwali 4G plan as a festive offer for new customers across the country. The plan, which is applicable from the 15th of this month to the 15th of next month, offers 30 days of free mobile services, including unlimited calls, 2 GB of data per day, and 100 SMS per day. Announcing this festive plan, Chairman and Managing Director, A. Robert J. Ravi said, the Diwali Bonanza plan at 1 rupee allows people to experience our state-of-the-art, Make-in-India 4G network, just as the nation comes together to celebrate.

Apart from this plan, BSNL has introduced five more plans on this festive occasion for different customer segments.

<><><>**CB/ARZOO/ISHANI/0405 HRS**

**PARAS EP-1 17/10/2025**

**WORLD MENOPAUSE DAY**

On the occasion of World Menopause Day today, the Ministry of Ayush urged women to embrace Ayurveda's holistic practices, balanced diet, herbal support, yoga, and mindful living. It said that this will ensure a smoother menopausal transition, improved quality of life, and healthier aging. The Ministry, through the Central Council for Research in Ayurvedic Sciences (CCRAS), emphasized Ayurveda's time-tested, integrative solutions to help women maintain physical, emotional, and hormonal balance during and after menopause. It also highlighted the importance of awareness, preventive care, and holistic management for women experiencing menopause. Speaking on the occasion, Secretary of the Ayush Ministry, Rajesh Kotecha, said that through focused research, clinical validation, and public health integration, the Ministry aims to make Ayurveda interventions for menopausal wellness more accessible and acceptable globally.

**<><>SAMARTH/ISHANI/2106HRS**

**SWATI MP-II 18.10.2025**

**MEHUL CHOKSI EXRADITION**

A court in Belgium has approved the extradition of fugitive diamond trader Mehul Choksi to India. Mehul Choksi is wanted in the 13,000 crore rupees Punjab National Bank (PNB) fraud case. The court in Antwerp yesterday ruled that Choksi's arrest by Belgian police, based on India's request, was valid. This marks a major step toward bringing the fugitive diamond trader back to India to face justice. Mehul Choksi was arrested on 11th of April by Antwerp police following a formal extradition request from the Central Bureau of Investigation (CBI). He has remained in custody since then, with multiple bail pleas denied due to concerns he might flee.

During the hearing, Belgian prosecutors supported India's case, while Choksi's legal team opposed the move. The court confirmed that all charges, including cheating, criminal conspiracy, and corruption, are valid under Belgian law as well. Choksi now has 15 days to appeal the decision

in Belgium's Supreme Court. If the appeal fails or is not filed, his return to India will proceed.

<><><>**CB/VISHAL/IANS/00350 HRS**

**SWATI MP-II 18.10.2025**

**BADMINTON**

In Badminton, star Indian Men's Doubles pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty advanced to the semi-finals of the Denmark Open. The Indian pair, winners of the BWF World Championships bronze medal earlier this year, defeated unseeded Indonesian duo of Muhammad Rian Ardianto and Rahmat Hidayat 21-15, 18-21, 21-16 in quarterfinal last night. The duo will take on Japan's Takuro Hoki and Yugo Kobayashi in the semi final today. However, Lakshya Sen crashed out of the tournament after losing to seventh-seeded Frenchman, Alex Lanier 9-21, 14-21 in in the Men's Singles quarterfinal.

<><><> **CB/NET/0356 HRS**

**PARAS CHAUHAN EP-II 17.10.2025**

**PAK- SOLDIERS KILLED**

Seven Pakistani soldiers were killed in a suicide attack by militants near the Afghan border today. Pakistani security officials said, the soldiers were killed in an attack by militants on a Pakistani military camp in north Waziristan, which also left 13 injured. They said, while one militant rammed an explosive-laden vehicle into the boundary wall of the military camp, two others tried to get into the facility and were shot dead.

**<><>VIKAS/NET/1949 HRS**